మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ఇబ్బందులు రానీయొద్దు

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్
- ప్రజాపాలన గ్రామ సభలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- అన్ని కౌంటర్లలో సిబ్బంది పూర్తి స్థాయిలో దరఖాస్తుల స్వీకరణ
- సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్



దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 02 ప్రభాతవార్త:** గ్రామ, పట్టణ స్థాయిలో ప్రజా పాలనకై ఏర్పాటు చేసిన అన్ని కౌంటర్లలో పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండి దరఖాస్తులు స్వీకరిస్తుండడం జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం తువ్వగడ్డ తండాలో గ్రామసభకు హాజరై అక్కడ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఏనుగొండలో దరఖాస్తుల స్వీకరణను, ఆయా కౌంటర్ల దగ్గరకు వెళ్లి పరిశీలించారు. ప్రజా పాలనలో వివిధ పథకాల కింద చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్న కౌంటర్లలోని బృందాలతో మాట్లాడుతూ లబ్దిదారులు అన్ని కాలమ్స్ పూర్తిగా నింపినట్లయితే వారి సహకారంతో అన్ని కాలమ్స్ పూర్తిగా నింపి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు. మంగళవారం వచ్చిన దరఖాస్తులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేదని బయట ఎక్కడైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపౌరుల పాలనలో వారు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ ఎంపిడిఓ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఉన్నారు.

## అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : గద్వాల జిల్లా వల్లూరు క్రాంతి



**ధరూర్ జనవరి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గట్టు మండల పరిధిలో గోర్లఖాన్ దొడ్డి గ్రామంలో రైతు వేదికలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ కాపీలను జతపరచాలని , ప్రజల నుండి తీసుకున్న ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తులను నిశిత పరిశీలన చేయాలని, పూరించని ఖాళీలుంటే సమాచారం తెలుసుకుని పూరించాలని సూచించారు. కౌంటర్లు అన్నింటిని తిరిగి, కౌంటర్లలో సిబ్బంది పనితీరును, రిజిస్టర్లను దరఖాస్తులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు , టెంటు, కుర్చీలు, ఏర్పాటు చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను అధికారులు జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ జబ్బార్, స్పెషల్ ఆఫీసర్ రమేశ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి : అదనపు కలెక్టర్




**నారాయణపేట ప్రతినిధి, జనవరి 2 ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ మయార్ మిత్తల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మక్తల్ నియోజకవర్గ అసెంబ్లీ పరిధిలోని బిఎల్‌ఓ సూపర్‌వైజర్లు కంప్యూటర్ ఆపరేటర్లకు ఎన్నికల నిమిత్తం శిక్షణ నిర్వహించగా అదనపుకలెక్టర్ హాజరై పలు సూచనలు చేశారు. బిఎల్‌ఓ యాప్ గురించి వివరించారు.

## నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలి

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్






కేక్ కట్ చేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 02 ప్రభాతవార్త:** నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని కొత్త ఏడాదిలో ముందుకు సాగాలని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. నూతన సంవత్సరం 2024 సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్ట ర్స్ కవాతు మైదానంలో జిల్లా పోలీసు అధికారులతో కలిసి కేక్ కట్‌చేసి ఎస్పీ హర్ష వర్ధన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ గడిచిన సంవత్సరం పోలీసుశాఖలో ఎన్నోనూతన ఒడవడికలను, అధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తిస్థాయి విధి నిర్వహణకు ఎంతో దోహదపడింది. లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్ట పరిధిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబం ధాలు కలిగి ఉండే అవకాశం ఉంటుంది. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా అదే శైలిలో అధికారులు, సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశిం చుకుని పని చేయాలన్నారు. తరచూ ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో చేసే పనితో పాటు ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ, ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా ఎన్నికలు నిర్వహించడంలో అందరూ తమవంతు కృషి చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలలో కూడా అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అనదపు ఎస్పీ రాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీలు, ఏఓ, సిఐ, ఆర్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ టెర్రర్..



రోడ్డు ప్రమాదాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి2, ప్రభాత వార్త:** కొంత ఏమరపాటు ఉన్నా ప్రణాలు గాల్లో కలిచే ప్రమాదం ఉంటుంది. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు ఒంటినిండా కండ్లు చేసుకొని నడపాలి. ప్రమాదం ఏ వైపు నుంచి ఎప్పుడు ఎలా వస్తుందో ఎవరూ ఊహించలేం. ద్విచక్ర వాహనదారులైతే తప్పనిసరి హెల్మెట్ ధరించాలి..కారు ఇతర వాహనదారులు సీటు బెల్లు పెట్టుకోనిదే వాహనం ముందుకు కదిలించొద్దు. మద్యం సేవించి వాహనాలు నడపడం అంటే ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లే. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రాణం ఎంతో విలువైంది. అందుకే వాహనదారులూ తస్మాత్ జాగ్రత్త.

- 2023లో 237 మంది మరణాలు..
- 2002తో పోల్చితే స్వల్పంగా పెరిగిన కేసులు
- మద్యం సేవించి, అతివేగం వల్లే ప్రమాదాలు..
- జాతీయ రహదారిపై ఇష్టారీతిగా రోడ్డు కోతలు
- మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డులోనూ అదే పరిస్థితి..

రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత యేడాదిలో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో 237మంది రోడ్డు ప్రమాదంలో మరణించారు. అయితే వీటిపై 224 కేసులు నమోదు చేయగా 224మంది క్షతగాత్రులయ్యారు. అయితే ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలు నడుపడం తరుచూ ప్రమాదాలకు కారణాలుగా అధికారులు చెబుతున్నారు. వీటికితోడు జాతీయ రహదారిలో ఇష్టారీతిగా రోడ్డు కోతలు పెట్టి అటు ఇటు వాహనాలు తిరుగుతుండడం ప్రమాదాలకు కారణంగా చెబుతున్నారు. 2022తో పోల్చితే 2023లో ప్రమాదాలు, మరణాల సంఖ్య కాస్త పెరిగింది.

**అతివేగమే ప్రమాదమా...:** వాహనాలను అతివేగంగా నడుపడం, అందులోనూ మద్యం సేవించి టూ వీలర్‌తో పాటు కార్లు, లారీలు నడుపుతున్నారు. ఇదే ప్రధాన కారణంగా పోలీస్ అధికారులు చెబుతున్నారు. అయితే వాహనదారులు తప్పని సరి నిబంధనలు పాటించాలనా పోలీసులు సూచిస్తూ తరుచూ అవగాహన కల్పిస్తున్నా తమకు పెడచెవిన పెట్టి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డులోనూ ఇష్టారీతిగా రోడ్డు కటింగ్స్ చేపట్టి రోడ్డును దాటుతునానరు. యూ టర్న్ ఉన్నా చాలా తక్కువ మంది యూ టర్న్ చేసి ప్రయాణం సాగిస్తుంటారు. దాదాపు కిలోమీటర్ ఆపై ప్రయాణం చేసి యూ టర్న్ తీసుకోవాల్సి ఉండడంతో అలా చేయకుండా స్థానికులు డివైడర్ల వద్ద, రోడ్డు మధ్యలో రాళ్లను తొలగించి వాహనాలు రోడ్డు దాటిస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.



**నిబంధనలు పాటిద్దాం..**
**అతివేగంగా వాహనాలు నడుపరాదు..**



వాహనాలు అతివేగంగా నడుపడం, మద్యం సేవించి వాహనాలు వాహనాలు నడుపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమాన విధిస్తున్నాం. కోర్టుకు తరలిస్తున్నాం. జైలు శిక్ష కూడా పడేలా చూస్తున్నాం. బైపాస్ రోడ్డులో రోడ్డు కటింగ్స్‌పై ఆరాతీస్తాం. రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గించేందుకు పోలీస్ శాఖ నుంచి అని చర్యలు తీసుకుంటున్నాం.

**– హర్షవర్ధన్, సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్, మహబూబ్‌నగర్**

| సంవత్సరం.. | 2022 | 2023 |
|---|---|---|
| ప్రమాదాలు | 222 | 224 |
| మరణాలు | 233 | 237 |
| క్షతగాత్రులు | 407 | 445 |

# ప్రజా పాలన కార్యక్రమం

**సమస్యలు ఉన్నట్లయితే ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తులు ఇవ్వాలి : వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



ఎంపీపీ కిచ్చారెడ్డితో కలిసి దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 2, ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం సంక్షేమ పథకాల దరఖాస్తులతో పాటు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నా అక్కడే ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తులు ఇవ్వాల్సిందిగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ప్రజా పాలన భాగంగా మంగళవారం ఉదయం వనపర్తి మండలంలోని నాచహళ్లి గ్రామంలో ఏర్పాటు చేసి ప్రజా పాలన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్ని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలో గుర్తించి అక్కడ పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. అభయహస్తం దరఖాస్తులతో పాటు ప్రజల వ్యక్తిగత సమస్యలు లేదా గ్రామ సమస్యలు ఉంటే తెల్ల కాగితంపై రాసి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఇవ్వాలని ప్రజలను కోరారు. దరఖాస్తులో రాసిన ప్రతి అక్షరం వారి భాధలు, సమస్యలు ఉంటాయని అందువల్ల అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను గ్రామ స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలను తీసుకోవాలని, ఒకవేళ గ్రామ స్థాయిలో పరిష్కారం కాని పక్షంలో తన దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. అభయహస్తం దరఖాస్తులు ఎలా పూరించాలి అనే విషయం చాలా మందికి తెలియదని అందువల్ల గ్రామంలోని చదువుకున్న యువత ఫారాలు నింపడంలో సహకరించాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పొందుపరిచి ఇవ్వాలన్నారు. అనంతరం ఎంపీపీ కిచ్చారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అన్ని గ్రామాలు, తండాల్లో తిరిగి ప్రజల సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలు నిరుపేద, బడుగు బలహీన అణగారిన ప్రజలకు అందించేందుకు ప్రజా పాలన అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని, ప్రజా పాలన కార్యక్రమం కింద అధికారులు, ప్రజా ప్రతినిధులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీను రూ 5లక్షల నుండి 10లక్షలకు పెంచడం జరిగిందన్నారు. వృద్దాప్య ఫింఛన్లు రూ 2వేల నుండి రూ 4వేలకు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, కౌలు రైతులకు సంవత్సరానికి రూ 12 వేల ఆర్థిక సహాయం, అర్హులందరికి తెల్ల రేషన్‌కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. నాఛహళ్లి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉందని వీటిని బాగు చేయించే విధంగా చర్యలను తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. అంతకు ముందు జిల్లా యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో సుదర్శన్, గ్రామ సర్పంచ్ మంద శశిరేఖ, ఉప సర్పంచి అబ్దుల్లా, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చు వివరాలను వెంటనే సమర్పించాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 2 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నారాయణపేట జిల్లాలోని మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు పోటీచేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలన్నింటిని బుధవారం సాయంత్రం కల్లా సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఖర్చు వివరాలకు సంబంధించి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఇచ్చిన ఎన్నికల ఖర్చుల వివరాలపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల ఖర్చు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా నేటి సాయంత్రానికల్లా సమర్పించాలన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని వెంటనే వివరాలను అందజేయాలన్నారు.

## డీఎంహెచ్ఓ ఛాంబర్‌ను ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి, జనవరి 02 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం క్రాస్ రోడ్‌లో గల జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ చాంబర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ఉన్న మెడిసిన్‌లను చూసి వాటిని ప్రత్యేక గదిలో నిల్వ చేయాలని అక్కడి అధికారులకు సూచించారు. కార్యాలయంలో గదుల కొరత ఉందని, కొన్ని రకాల మెడిసిన్‌లను గదుల్లో ఉంచితే వాసన వ్యాపించడంతో ఇబ్బంది కలుగుతుందని కార్యాలయ సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. అయితే పై అంతస్థులోని గదుల్లో నిల్వ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ సౌభాగ్యలక్ష్మి, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓడాక్టర్ శైలజ, ఆకార్యాలయ అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలతో నగర సంకీర్తన



నగర సంకీర్తన నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 02 ప్రభాతవార్త:** అయోధ్యలోని శ్రీరామ మందిరంలో తీర్థ కళశాలతో పూజలు నిర్వహించి తీసుకొచ్చిన అక్షింతలతో మండల కేంద్రంలోని శ్రీ పాండురంగనాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నుంచి అక్షింతలు శ్రీరాముడి చిత్రపటంతో పురవీధుల గుండా భజనల చేస్తూ శోభయాత్ర చేపట్టారు. జనవరి 22న మహాప్రతిష్ట మహోత్సవం రోజున పూజలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, విశ్వహిందు పరిషత్ బాధితులు వేణుగోపాలాచారి, ఉప్పు ఆంజనేయులు, శ్రీధర్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, గ్రామస్తులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, పాండుచారి, లక్ష్మయ్య, రామాచారితో పాటు తదితరులు ఉన్నారు.

## నాకు ఎస్కార్ట్ వద్దు

- ప్రజా రక్షణకు ఉపయోగించండి
- ఎస్పీని కలిసిని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి
- ఎమ్మెల్యే నిర్ణయంకు నెటిజన్ల ప్రశంసలు



ఎస్పీ హర్షవర్ధన్‌ను కలిసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి2, ప్రభాతవార్త:** మొదటి నుంచి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నారు. మొన్న పార్టీలో చేరికల విషయంలో నూతన ధోరణిలో స్పందించగా, నేడు ఎస్కార్ట్ వాహనం విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తనకు పోలీస్ ఎస్కార్ట్ ఏమీ వొద్దని డీజీపీకి లేఖ రాశారు. ఈమేరకు మహబూబ్‌నగర్ మంగళవారం ఎస్పీ హర్షవర్ధన్‌ను కలిశారు. బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఎస్పీ లక్ష్మన్‌ను కూడా కలిశారు. తనకు ప్రభుత్వంకల్పించిన 2+2 సెక్యురిటీ సరిపోతుందని స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో పోలీస్ సిబ్బంది కొరత ఉందని తనకు కేటాయించడం వల్ల లా అండర్ ఆర్డర్‌కు ఇబ్బంది అవుతుందని ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తనకు అవసరమనుకుంటే ముందుగానే చెప్తానని వివరణ ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి పలువురు కౌన్సిలర్లు వస్తామని వార్తలు రావడంపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఇతర పార్టీల నుంచి నాయకులను చేర్చుకోమని, పార్టీ కోసం పని చేసినవారికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. నిన్న ఎస్కార్ట్ విషయంలోనూ కొత్త పంథాలో నిర్ణయం తీసుకోవడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ప్రజలకు సేవలందించడమే లక్ష్యం

- అదనపు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

**ఉప్పునుంతల, జనవరి 02 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంళవారం మండలంలోని పెనిమిళ్ళ గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన 6 గ్యారంటీల స్వీకరణ కార్యక్రమాల నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించి అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. దరఖాస్తులు అందిస్తున్న లబ్దిదారులతో అందుతున్న సేవల గురించి ఎందుకోసం దరఖాస్తులు చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, లబ్దిదారులకు కావలసిన అన్ని దరఖాస్తులు సంబంధిత కేంద్రాల వద్ద సిద్ధంగా ఉన్నాయని వివరించారు. అదేవిధంగా హెల్ప్‌లైన్ సౌకర్యం కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్, ఉప్పునుంతల మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు జక్కా చంద్రశేఖర్‌రెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ కట్ట వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, స్థానిక నాయకులు విజయేందర్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి (రాజు) ప్రతాప్‌రెడ్డి, పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్యశాఖ, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మర్రిపల్లి గ్రామంలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు.

## అయోధ్య రాముని అక్షితల వితరణ



**భూత్పూర్, జనవరి 2, ప్రభాతవార్త:** అయోధ్య రాముని అక్షితలను భక్తులు మంగళవారం భూత్పూర్ పట్టణంలోని శ్రీ అంజనేయస్వామి దేవాలయం నుంచి భారీ ఊరే గింపుగా తీసుకెళ్లి ఇంటింటికి వితరణ చేశారు. ఇందులో భాగంగా భూత్పూర్ శ్రీహనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు ఊరేగింపుగా వెళ్లి ఊరు చివరలో ఉన్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నివాసం వద్ద చైర్మన్ దంపతులకు అందజేశారు. చైర్మన్ దంపతులు అయోధ్య రాముని అక్షితలను తలపై మోసు కొని మహా భాగ్యంగా స్వీకరించి ఇంట్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూర్‌నారాయణగౌడ్, బజారు పరుశురాం, సత్తూర్ తిరు పతయ్యగౌడ్, బీజేపి నాయకుడు తోక నరేందర్‌గౌడ్‌తో పాటు భజన బృందం సభ్యులు సత్తూర్ కృష్ణయ్యగౌడ్, చీపుర్ల సాయిలు, శ్యాంసుంద రాచారి, గడ్డం శ్రీనివాసులు, తిర్లపురం రాజు, పిచ్చకుంట్ల నర్సింహ్మా, జి ప్రవీణ్‌కుమార్, ఎం రాములుతో పాటు వీహెచ్‌పి హిందూవాహిని మహిళలు పాల్గొన్నారు.

## భూత్పూర్ పీహెచ్‌సీలో యునానీ వైద్య శిబిరం



**భూత్పూర్, జనవరి2, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ యునానీ వైద్యశాలలో మంగళవారం వైద్యశిబిరం నిర్వ హించారు. యునానీ వైద్య నిపుణులు డాక్టర్ జహీరొద్దిన్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన యునానీ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీరొద్దిన్ మాట్లాడుతూ శీతాకాలంలో చలిజ్వ రాలు, విషజ్వరాలు వచ్చే ప్రమాదమున్నందున మంచినీటిని కాచి వడపోసి సేవించాలని, సాధ్య మైనంతవరకు శీతల పానీయాలు తీసుకోరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో యునానీ అసిస్టెంట్ సాబేర్ ఇతర సిబ్బంధి పాల్గొన్నారు.

## పోల్కంపల్లి సర్పంచిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల



**భూత్పూర్, జనవరి2, ప్రభాతవార్త:** మోకాలు సంబంధిత శస్త్రచికిత్స చేసుకుని చికిత్స పొందుతున్న పోల్కంపల్లి గ్రామ సర్పంచి శ్రీకాంత్‌రెడ్డిని మంగళవారం మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి పరామర్శిం చారు. శ్రీకాంత్‌రెడ్డి త్వరగా కోలు కోవాలని ఆకాక్షించారు.

## అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు



**మల్దకల్, జనవరి2, ప్రభాతవార్త:** మంగళవారం మల్దకల్ మండల పరిది లోని మేకల సోంపల్లి, దాసరిపల్లి, కుర్తిరావుల చెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో మల్దకల్ ఎంపీపీ వై.రాజారెడ్డి, జడ్పీటీసీ వై.ప్రభాకర్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎంపీపీ వై.రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రజలకు సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. అభయ హస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారెంటీలను అమలుచేస్తున్నందున, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి , ఇందిరమ్మ, ఇండ్లు, చేయూత, పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు కంకణబద్దులై కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల ఎమ్మార్వో హరికృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో జి.కృష్ణయ్య, ఎంపీఓ ప్రవీణ్‌కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, గిర్దావర్, నాగిరెడ్డి, ఆయా శాఖల అధికారులు బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రామేశ్వర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరసింహరెడ్డి, బుచ్చన్న గౌడ్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాస్కుల పంపిణీ



**వీపనగండ్ల, జనవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని సంపత్ రావు పల్లి గ్రామానికి చెందిన సామాజిక యువకుడు అంజి విద్యార్థులకు మాస్కుల పంపిణీ చేశారు. ఆయన ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ కరోనా వ్యాధి మళ్లీ విజృంభిస్తుంది అన్న నేపథ్యంలో విద్యార్థులు బడులు మాను వేయకుండా రతక్ష కవచం లాగా ఉండే మాస్కులను తమ సొంత ఖర్చుతో విద్యార్థులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని చిన్న పిల్లలు విద్యార్థులు ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి కరోనా లాంటి భయంకర వ్యాధులను దూరం చేయవలసిన అవ సరం ఎంతైనా ఉన్నదని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాస్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్‌రావుపల్లి పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## బాలమృతం ఫుడ్ పంపిణీ

**వీపనగండ్ల, జనవరి 2, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో నీ నాల్గవ అంగన్వాడి సెంటర్లో మంగళవారం నాడు బాలామృతం ఫుడ్ చిన్నపిల్లలకు పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండే విధంగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్న ఉపాధ్యాయులు వారి పై శ్రద్ధతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి ఎదుగుదల బాగుంటుందని బుద్ధి మాధ్యం కూడా సక్రమంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. వారు ఆరోగ్యంగా ఉండాలనే సద్దుదేశంతో ప్రభుత్వం బాలామృతం ఫుడ్ పంపిణీ చేయడం జరుగుతుందని అందులో పిల్లల ఎదుగుదలకు సంబంధించిన ఆహారం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఎత్తులు జరువులు జబ్బా కొలతలు తదితర శారీరక దారుణ్యాలను కొలత చేసి వారి యొక్క ఎదుగుదలను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎల్లమ్మ పిల్లల తల్లులు అంగన్వాడీ ఉపాధ్యాయులు ఎల్లమ్మ సుగుణబాయి ఆయాలు ఈశ్వరమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాలామృతం పంపిణీ చేస్తున్న సర్పంచ్ నరసింహారెడ్డి

# అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీ పథకాలను అందిస్తాం

● ఎంపిపి అరుణా నరసింహారెడ్డి

**ఉప్పునుంతల, జనవరి 02 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరిపల్లి, మర్రిపల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం గ్రామసభలు గ్రామ సర్పంచ్‌లు అనంత ఇంద్రసేనారెడ్డి, పద్మ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు లబ్దిదారునికి అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలన్నారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం కష్టపడి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు సుజాత, అబ్రహార్, ఐకెపి ఎపిఎం సైదులు, ఎంపిటిసి నాగటి మల్లయ్య, ఉప్పరపల్లి ఉపసర్పంచ్ వెంకటయ్య, నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, మనోహర్‌రావు, రామచంద్రయ్య, స్థానిక పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, లక్ష్మణ్, టేబుల్ ఇంఛార్జిలు, పంచాయతీ శాఖ, రెవెన్యూ, విద్యుత్, వైద్య, అంగన్‌వాడి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి

**నేడు గ్రామసభలు:** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం గ్రామసభలు నేడు మండలంలోని మామిళ్ళపల్లి, దాసర్లపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు తెలిపారు. గ్రామ సభలకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ కోరారు.

# విద్యార్థులు అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 02 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు స్కూలుకు వచ్చి పోయే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే స్కూళ్లలో, ఊరికి వెళ్లే సమయంలో ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాప్‌లో, ఇంటికి వెళ్లే సమయాలలో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసినట్లు అయితే వెంటనే జిల్లా షీటీం పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670398 లేదా డయల్ 100కు కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అమ్మాయిలను ఎవైనా వేధింపులకు గురి చేసిన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లయితే వెంటనే షీటీం పోలీసులకు ధైర్యంగా ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటికాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది. చాలామంది సోషల్ మీడియాకు అలవాటు పడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయాన్ని వృధా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబర్చాలని సూచించారు. విద్యార్థులు చిన్న తనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలన్నారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామనిటార్గెట్ పెట్టుకొని చదివిఉద్యోగం సాధించిమీ తల్లిదండ్రులకు, సమాజానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. మిమ్మల్ని చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీటీం పోలీసులు బాలరాజు, సమీన, లయక్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

# మన్నె వెంకట్రాంరెడ్డికి ఘన నివాళి

- ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా నేతలు
- పార్టీలకతీతంగా హాజరైన నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి2, ప్రభాతవార్త :** ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ మన్నె జీవన్‌రెడ్డి తండ్రి మన్నె వెంకట్రామ్‌రెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం గురుకుంటలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నేతలు హాజరై వెంకట్రామ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేలు జి మధుసూదన్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, నేతలు పద్మజారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, బాలాత్రిపుర సుందరి, సాహితీరెడ్డితోపాటు పలువురు నేతలు నివాళులర్పించారు. వీరితోపాటు బీఆర్‌ఎస్ నేతలు మాజీ మంత్రి వీశ్రీనివాస్‌గౌడ్, ఎంపీలు మన్నె శ్రీనివాసరెడ్డి, రాములు, బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, చిట్టె రామ్మోహన్‌రెడ్డి, గిరిజన కార్పొరేషన మాజీ చైర్మన్ మాజీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మాజీ ఎంపీపీ శీనయ్య పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు



నివాళులర్పిస్తున్న వంశీచందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న డీకే అరుణ, బీజేపీ నేతలు

# ప్రజల సమస్యలను పరిష్కరించి వారిలో సంతోషం నింపాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ● కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వనపర్తి ప్రతినిధి, జనవరి02, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించి ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మోములో సంతోషాన్ని నింపాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమై అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. 2024 సంవత్సరంలో అధికారులు వారి సిబ్బంది అందరు ఆయురోగ్యాలతో ఉండాలని అనుకున్న పదోన్నతులు, బదిలీలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదే సమయంలో కాలం మారుతుందని, మారుతున్న సాంకేతిక యుగంలో అధికారులు సైతం తమ నైపుణ్యాన్ని పెంచుకుని ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మోములో సంతోషాలు నింపాలని అప్పు డే మన ఉద్యోగానికి సార్థకత ఉంటుందన్నా రు. ప్రభుత్వం ద్వారా అమలు చేసే అన్ని సంక్షేమ అభివృద్ధిపథకాలను అర్హులైన చివరి లబ్దిదారుని అందించే విధంగా నిబద్ధత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం నుండే అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావుతో పాటుగా జిల్లా అధికారులు కలెక్టర్‌కు పుస్త కాలు, డిక్షనరీలు, పూలమొక్కలు, బొకేలను ఇస్తూ ఆంగ్లసంవత్స రాదిశుభాకాంక్షలను తెలిపారు.



# ప్రజాపాలనతో ప్రజలకు భరోసా

**ధరూర్, జనవరి2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామన్నారు. అభయహస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారెంటీలను అమలు చేశామని, మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని సరితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి, ఎంపిపి నమ్మూనిస బేగం, సర్పంచు పద్మమ్మ, ఉప సర్పంచు సవారన్న, శ్రీకాంత్‌రెడ్డి, జాకీర్, కుర్వ శ్రీనివాసులు, రాజా రెడ్డి, ఎంపీటీసీ దౌలన్న, రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి కరెన్న, మాజీ ఎంపిటిసి దుబ్బన్న, ఎంటికల హన్మంతు, నాగన్న, మధుసూదన్ తదితరులు ఉన్నారు.



## బాధితులకు చెక్కులు అందజేత

**వనపర్తి ప్రతినిధి, జనవరి02, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని గోపాల్‌పేట మండలం పొలికేపాడు గ్రామానికి చెందిన చెన్నమ్మకు రూ 2 లక్షల, వనపర్తి మండలం తూర్పుతండా చిట్యాల గ్రామానికి చెందిన క్రీడాకారిణి శాంతకుమారికి రూ లక్ష విలువ గల సీఎం సహాయనిధి నుండి విడుదలైన ఎల్‌వోసీలను చికిత్సల నిమిత్తం మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో భాధితులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమం

**మల్దకల్, జనవరి2, ప్రభాతవార్త:** మల్దకల్ మండలం కుర్తిరావుల చెరువు గ్రామంలోప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. మల్దకల్ ఎంపీపీ వై.రాజారెడ్డి, జడ్పీటీసీ వై.ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ, డిప్యూటి ఎమ్మార్వో సురేష్ బాబు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, గిర్దావర్ నాగరెడ్డి , సర్పంచు జయమ్మ, లక్ష్మన్న, వారినిర్వహణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వీరితో పాటు వెంకట్‌రెడ్డి, నరసింహరెడ్డఇ, బుచ్చన్న, వివిధ శాఖల అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముని అక్షితలు



**వనపర్తి టౌన్, జనవరి 2, ప్రభాతవార్త:** మంగళవారం ఉదయం 9 గంటలకు వల్లభ నగర్ శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాముని అక్షంతలు బచ్చు రాము పూజల అనంతరం 33 వార్డులో ప్రజలకు ఇంటింటికి అక్షంతలు పంచడం జరిగింది. రామ మందిరం జనవరి 22వ తేదీ ప్రతిష్ట ఇస్తున్నారు కాబట్టి దేశ ప్రధాన నరేంద్ర మోడీ రాముని అక్షంతలు ప్రతి ఇంటికి చేరాలని దివ్యమైన అక్షంతలు 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు తర్వాత ఉతయము మామిడి తోరణాలతో ఇంటిలో పండుగ లాగా చేసుకోవాలని తోరణాలతో ప్రతి ఇంటిలో ప్రతి మనిషి తల పై అక్షంతలు వేసుకోవాలని పిలుపు ఇవ్వడం జరిగింది. రాముని అక్షంతలు తలపై వేసుకున్న ప్రతి ఒక్కరు పునీతులు అవుతారని వారి యొక్క కుటుంబ సంతోషంగా ఉంటుందని వారి యొక్క సమస్యలు లేకుండా ఉంటాయని కోరికలు కూడా తీరుతాయి రాముని అక్షింతలు ఎవరు కూడా ఎక్కడ కూడా పడేయవద్దు ఈ దివ్యమైన అక్షంతలు దాదాపు 60 కుటుంబాలకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమిత్రమ్మ కవిత అరుణ్, జ్ఞానేశ్వర్ పరుశురాం బాలయ్య అర్జున్ పాల్గొన్నారు.

ఫొటో రైటప్ : 2 వనపర్తి 6 వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాముని అక్షంతలు పూజలు పాల్గొన్నా బచ్చు రాము

## నేడు సంగం శరణం గచ్ఛామి అనే ప్రత్యక్ష నాటకం

**వనపర్తి ప్రతినిధి, జనవరి02, ప్రభాతవార్త** బుధవారం సాయంత్రం 5.30గంటలకు జిల్లా కేంద్రంలోని సురవరం సాహితి కళాభవన్ నందు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర, లక్ష్యం గురించి సంగం శరణం గచ్ఛామి అనే ప్రత్యక్ష నాటకం ప్రదర్శించబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నుషిత మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ప్రత్యక్ష నాటకంకు కార్యక్రమంకు జిల్లాలోని ప్రజలందరు హాజరై వీక్షించాలని ఆమె ప్రకటన ద్వారా కోరారు.

## 4న డాక్టర్ లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**వనపర్తి ప్రతినిధి, జనవరి02, ప్రభాతవార్త :** అంధుల లిపి సృష్టికర్త డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 215 వ జన్మదిన వేడుకలను ఈ నెల 4వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి రామ మహేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంకు జిల్లాలోని అంధుల వికలాంగుల సంఘం నాయకులు పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రకటన ద్వారా కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



అమరచింత జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాలు పరిశీలిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

**అమరచింత, జనవరి2, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం అమరచింత పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో భోజనశాలను వంటగ దిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవమాట్లాడుతూ, గత ప్రభుత్వం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు భోజనశాల కొరకు భవన మంజూరైన పూర్తికాకుండానే కాంట్రాక్టర్ బిల్లులు రాలేదుని సాకుతో బిల్డింగ్ పనులు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే భోజనశాల బిల్డింగులు పూర్తిచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల అప్పులు చేసి విద్యార్థులకు సరుకులు అందజేస్తున్నారని తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ ఎత్తు తక్కువ ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కాంపౌండ్ వాల్‌ను ఎత్తు పెంచాల ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అశోక్, ప్రశాంతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు అవుతాయి



**కొత్తకోట, జనవరి2 , ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తోందని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, 11 వార్డు సభ్యుడు జేఎమ్ మిషేక్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 అభయహస్తం గ్యారెంటీల పథకాల దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రాల్లో 11వ వార్డు పరిధిలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ దరఖాస్తులను పూరిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసన్న, కళ్యాణ్ లు కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అప్లికేషన్లు నింపుతున్నట్లు తెలిపారు.

## జిరాక్స్ సెంటర్లో ప్రభుత్వ అభయ హస్తం?!

### ఆరు గ్యారంటీల అభయ హస్తం దరఖాస్తు జిరాక్స్ సెంటర్లో లభ్యం

**వీపనగండ్ల, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం దరఖాస్తు ఫారం ప్రజా పాలన సదస్సులో లబ్దిదారులకు ప్రభుత్వ అధికారులే అందజేస్తుండగా వాటిని జిరాక్స్ సెంటర్లో మీసేవ సెంటర్లో ఐదు రూపాయలకు ఒక ఫారం చొప్పున అమ్ముకొని వ్యాపారం చేసుకుంటున్నారు. అయితే వీటిని ఎక్కడ మీసేవ సెంటర్లో గానీ జిరాక్స్‌లో గాని దరఖాస్తులు అమ్మితే వారి పై కేసు నమోదు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ ఆ ఆదేశాలను బేకాతర చేస్తూ జిరాక్స్ సెంటర్లో మీసేవ సెంటర్లు సొమ్ము చేసుకుంటున్నాయి అయితే అధికారులు ప్రజా పాలన నిర్వహించే రోజు కన్నా ముందరనే ఆ గ్రామంలో దరఖాస్తులు ఇస్తున్నప్పటికీ అక్కడికి వెళ్లి లబ్దిదారులు తీసుకోకుండా మీసేవ సెంటర్లో జిరాక్స్ సెంటర్లో కొనుగోలు చేయడం విశేషం అయితే అలా అమ్మిన సెంటర్లలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ పోలీసు నిఘా కానీ అధికారులన్నీగా లేకపోవడం వల్ల అవి ఆ గ్రామానికి రాకముందే నాలుగు రోజులు మూడు రోజుల ముందే విక్రయించడం జరుగుతుంది. తర్వాత వాటిని తీసుకునే లబ్దిదారులు మళ్లీ అధికారులతో వారు ఇచ్చే ఫారం తీసుకొని వారి యొక్క కుటుంబ డీటెయిల్స్ ను నింపి ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. అయితే జిరాక్స్ సెంటర్ల పై నిగా పెట్టి అరికట్టవలసిన బాధ్యత అధికారులపై ఉన్నదని లబ్దిదారులు అంటున్నారు.

## చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న భక్తులు

దేవరకద్ర,డిసెంబరు 02 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామిని దేవస్థానం హుండీ లెక్కింపును మంగళవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా దేవస్థానానికి జాతర పరంగా రూ.5లక్షల 70వేల 94 రూపాయల హుండీ ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ సునిల్‌కుమార్‌చారి, ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, వ్యవస్థాపక వంశీయులు గోపాలచారి, భీమాచారి, రాఘవేంద్రా చారి, హనుమేశచారి, పరిమళాచారి, మేనేజర్ ప్రసాద్, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

వెల్దండ, జనవరి 02 ప్రభాతవార్త: వెల్దండ మండలం భైరాపూర్ వాగు నుంచి అదే గ్రామానికి చెందిన వరికుప్పల విష్ణు తన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా వెల్దండలో పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మంగళవారం ఉదయం విష్ణు భైరాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

వెల్దండ, జనవరి 02 ప్రభాతవార్త: మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన గుణగంటి శంకర్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన గుణగంటి చంద్రయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు గ్రామంలోని చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద అకారణంగా పట్టుకొని కొట్టారని శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## విద్యుదాఘాతానికి యువకుడి మృతి

వెల్దండ, జనవరి 02 ప్రభాతవార్త: వెల్దండ ఉమ్మడి పరిధిలోని జూపల్లి గ్రామ శివారులో మంగళవారం విద్యుత్ ప్రమాదంలో వెల్దండ మండల కేంద్రానికి చెందిన మల్లెపల్లి బాలరాజు (27) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మల్లెపల్లి బాలరాజు గత కొన్ని రోజులుగా జిల్లా కేంద్రానికి చెందిన ఓ కాంట్రాక్టర్ వద్ద ఇంటర్‌నెట్ కేబుల్ ఫైబర్ వైర్లు లాగేందుకు కూలీ పనికి వెళ్తున్నారు. రోజు మాదిరిగానే గ్రామానికి చెందిన గోరటి సుధాకర్, ప్రవీణ్, ఏదులపల్లి రమేష్‌లను బాలరాజు కూలీ పనులకు తీసుకెళ్లారు. లింగారెడ్డిపల్లి నుంచి జూపల్లి రోడ్డు మార్గంలో ఇంటర్‌నెట్ ఫైబర్ లాగేందుకు విద్యుత్ స్తంభాలు దూరంగా ఉండటంతో విద్యుత్ స్తంభాల మధ్య స్తంభాలు ఏర్పాటు చేసే విధంగా కంపెనీ వారు మార్కింగ్ ఇచ్చారు. పనులు చేస్తున్న క్రమంలో స్తంభం ఎత్తగానే పైనున్న ఎల్‌టీ వైర్‌కు తగలడంతో ప్రమాదంలో బాలరాజు అక్కడికక్కడే మృతి చెందడంతో పాటు సుధాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రవీణ్, రమేష్‌లకు గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలరాజు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఒక 5 సంవత్సరాల పాప ఉంది. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిరిగిరి గురుస్వామికి డాక్టరేట్ పట్టా



పెబ్బేరు,జనవరి 2, ప్రభాతవార్త : పాలమూరు విశ్వవిద్యాలయంలోని జంతు శాస్త్ర విభాగంలో గత దశాబ్ద కాలంగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న సిరిగిరి గురుస్వామికి డాక్టరేట్ పట్టాను మంగళవారం అందుకున్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన సిరిగిరి మునెమ్మ, భీమయ్య దంపతులు రెండవ కుమారుడు సిరిగిరి గురుస్వామి. నిరుపేద కుటుంబంలో జన్మించాడు. విద్యలో రాణించి పట్టుదలతో పేదరికాన్ని జయించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జంతుశాస్త్రంలో, ఎంఎస్సితో, బీఈడీ పట్టాను సాధించాడు. ఉన్నత విద్య బోధనకు కావలసిన సెట్ అర్హతను సాధించి పాలమూరు విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బోధనతో పాటు యూనివర్సిటీకీ సంబంధించి వివిధ అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందాడు, జంతు శాస్త్రంలో విభాగదిపతిగా పనిచేశారు. జంతుశాస్త్ర విద్యార్థులకు వ్యవసాయ కీటక శాస్త్రాన్ని బోధిస్తూ వ్యవసాయ రంగం పై, పరాని కీటకాల నివారణ పై అవగాహన పెంపొందిస్తున్నారు. డైవర్సిటీ అండ్ ఎకాలజీ ఆఫ్ స్పైడర్ పాన ఇన్ డిఫరెంట్ ఆగ్రో ఎకో సిస్టమ్స్ ఆఫ్ మహబూబ్‌నగర్ తెలంగాణ అనే అంశం పై విస్తృత పరిశోధన చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జంతుశాస్త్ర విభాగం నుంచి డాక్టరేట్ పట్టా లభించింది. జంతు శాస్త్ర విభాగధిపతి ఆచార్య మాధవి పర్యవేక్షణలో గురు స్వామి పీహెచ్ డి పరిశోదన చేశాడు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పలు పరిశోధన పత్రాలను సమర్పించి విద్యారంగా నిపుణులచే ప్రశంస అందుకున్నాడు, తనకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా వీసి రిజిస్టర్ ను కలిసి పుష్పగుచ్చం అందించాడు. భవిష్యత్తులో మరిన్ని పరిశోదన పత్రాలు రూపొందించి ఉత్తమ అధ్యాపకుడిగా ఎదగాలని వీజీ రిజిస్టర్. ఓయూస్టి అధ్యాపకులు గురుస్వామిని అభినందించారు.

## కొనసాగిన అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తులు

ఇటిక్యాల,జనవరి 02 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికి అభయహస్తం పథకంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలను అందించేందుకుగాను గ్రామాలలోని ప్రజల నుండి దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని సాతర్ల, వావిలాల, కోదండపురం, షేక్‌పల్లి గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమం కొనసాగింది. సాతర్లలో ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు, కోదండపురంలో ఎంపిడిఓ రాఘవ, షేక్‌పల్లిలో ఇంచార్జి తహసిల్దార్ నందిని, వావిలాలలో ఎంపిఓ భాస్కర్ యాదవ్, ప్రత్యేక అధికారులుగా పని చేశారు. అదే విధంగా సాతర్లలో 490, వావిలాలలో 432, కోదండపురంలో 435, షేక్‌పల్లిలో 281 చొప్పున ఆరు గ్యారంటీ పథకాలు, ఇతర సమస్యల కోసం దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వారిగా పంచాయతీ కార్యదర్శులు పనిచేశారు. అలాగే కార్యక్రమంలో గ్రామాలలో సర్పంచ్ రవిందర్‌రెడ్డి, జయ చంద్రారెడ్డి, ఎంపిటిసి లతాచంద్రగౌడ్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ భీమ్‌సేన్‌రావు పాల్గొన్నారు.




అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

# విద్యార్థులు కలలను సహకారం చేసుకోవాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి,జనవరి 02 ప్రభాతవార్త: విద్యార్థులు, చిన్నారులు వారి కళలను సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ హోమ్‌లో నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు గొప్ప కలలు కని వాటిని సాకారం చేసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. చిన్నప్పటి నుంచే గొప్ప కలలు వాటిని సాకారంకోసం భగీరథ ప్రయత్నం చేయాలని అప్పుడే వారి కృషికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని, అది చదువులోనైనా, ఆటల్లోనైనా కావచ్చన్నారు. ఇందుకోసం ఏదైనా సరే ఇష్టపడి చేసేనే కష్టమైన సులువుగా అనిపిస్తుందని అన్నారు. విద్యార్థులు కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్త సంవత్సరం వేడుకలను విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి విద్యార్థులకు తినిపించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ముసాయిదాబేగం, సిడబ్ల్యుసి చైర్మన్ సహదేవుడు, సభ్యులు జయభారతి, శైలజ, డిసిపిఓ నరసింహ, సూపరింటెండెంట్ సుధారాణి, ఐసిపిఎస్, చిల్డ్రన్ హోం సిబ్బంది పాల్గొన్నారు.



చిల్డ్రన్ హోమ్‌లో చిన్నారులకు కేక్ తినిపిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## కొత్త ఏడాదిలో అధికారులు సరికొత్త లక్ష్యాలను చేరుకోవాలి : జిల్లా కలెక్టర్



గద్వాల ప్రతినిధి,జనవరి2 ప్రభాతవార్త: నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు, అధికారులు మీ కుటుంబ సభ్యులందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. మంగళవారం నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది అందరు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను అందరిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి కూడా నూతన సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలతో ముందుకు వెళ్తూ ప్రభుత్వం చేపట్టే పలు కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెచ్చేలా సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించేలా అధికారులు అందరు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, కాంతమ్మ, డిపిఆర్ఓ చెన్నమ్మ, పుష్పమ్మ, లక్ష్మణ్, గోవింద్‌నాయక్, గోవిందు, మహేష్‌కుమార్, యాదగిరి, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ బధ్రప్ప, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఎటిఎం మిషన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

గద్వాల ప్రతినిధి,జనవరి02 ప్రభాతవార్త : జిల్లాలో ఉద్యోగస్తుల సౌకర్యార్థం మెరుగైన సర్వీసులు అందించడానికి ఉపయోగంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సముదాయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎటిఎంను రిజినల్ డైరెక్టర్ కె. నిచలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ సముదాయంలో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరికి ఉపయోగంగా ఉంటుందని ఎటిఎంను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యోగులందరికి సమయం ఆదా అవుతుందని అన్నారు. అందరు ఎటిఎంను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రిజినల్ డైరెక్టర్ కె. నిచల, రీజినల్ మేనేజర్ ఆర్. సత్యనారాయణ, ఎల్‌డిఎం అయ్యపురెడ్డి, బ్రాంచ్ మేనేజర్లు ఆర్‌జి యాదవ్, రమా స్మృతి, ఏఓ భద్రప్ప, జిల్లా అధికారులు తదిరతులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎటిఎం మిషన్‌ను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి, బ్యాంకు అధికారులు

# ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

వీపనగండ్ల, జనవరి 2,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ సదస్సుకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని వనపర్తి జాయింట్ కలెక్టర్ తిరుపతిరావు తెలిపారు. మండలంలోని తుమ్మకుంట గ్రామంలో మంగళవారం నాడు ప్రజా పాలన సదస్సు నిర్వహించడం జరిగింది. ఆ సదస్సుకు వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుపతిరావు మండల పరిషత్ అధికారి కథలప్ప తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తూముకుంట గ్రామం నుండి 826 పుల్గర్ జర్లగ్రామం నుండి 3504 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో కథలప్ప ఎమ్మార్వో వరలక్ష్మి తెలిపారు. అయితే గత నాలుగు రోజుల నుండి రంగ వరం కొర్లకుంట వల్లభాపురం తండా వల్లభాపురం గోవర్ధనగిరి గోపాల్దిన్నె నాగర్ల బండ తండా తదితర గ్రామాల నుండి మంగళవారం వరకు 3566 వచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో లబ్దిదారులు వారి వారి సమస్యలపై దరఖాస్తులను గ్రామపంచాయతీ దగ్గరకు తీసుకొస్తున్న సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ల ఉపాధ్యాయులు అధికారులు మండల స్థాయి పాల్గొన్నారు.



దరఖాస్తుల స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ తిరుపతిరావు

# ప్రజాపాలన పారదర్శకంగా జరగాలి

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట,జనవరి 2,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన హాభయహస్తం కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా నిర్వహించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కనిమెట్ట, మదనపురం మండలంలోని కొన్నూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన అంతమై ప్రజా పాలన ప్రారంభమైందని అన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ది కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, మీ సేవలు, అధికారుల చుట్టూ తిరగకుంగా, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి రూపాయి ఖర్చు లేకుండా అప్లికేషన్ లు తీసుకునే నూతన ఒరవడిని ప్రారంభించామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీని పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. రేషన్ కార్డు లేకపోయినా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం కనిమెట్ట లో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయజ్, కృష్ణ రెడ్డి, ప్రశాంత్, డాక్టర్ బాబు, తహశీల్దార్ బాల్ రెడ్డి, ఎపిఓ రాములు, మేస్త్రి శ్రీను, వేముల శ్రీనివాస్ రెడ్డి, బిమపల్లి నరేందర్ రెడ్డి, మిషేక్, కనిమెట్ట గ్రామ సర్పంచ్ రాణి పరమేష్, మాజీ సర్పంచ్ పెంటయ్య, గుంత రమణ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్



## పోస్టర్లను విడుదల చేసిన కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,జనవరి 02 ప్రభాతవార్త : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 5వ తరగతిలో ప్రవేశాల కోసం విటిజిసెట్ 2024 నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబంధించిన ప్రచార పోస్టర్లను మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష విడుదల చేశారు. ఈ పరీక్షను 2024,25 విద్యా సంవత్సరానికి గాను అన్ని గురుకులాల్లో అనగా టిఎస్‌డబ్ల్యుఆర్, టిటియుఆర్, టిఆర్‌ఈఐ 4 ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ 5వ తరగతి ప్రవేశానికి తేది. 11.05.2024 ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 1గం.లవరకు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కొన్ని ప్రత్యేక కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయకర్త దేవసేన తెలిపారు. ఈ పరీక్ష ఓఎంఆర్ ఆధారిత పరీక్ష అని, దీనిలో 100 మార్కులకు గాను బహుళైచ్చిక ప్రశ్నలను ఇస్తారని ఆమె తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఈనెల 6లోపు విద్యార్థులు ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.



## అర్హులైన వారందరికి అభయహస్తం ఆరు గ్యారంటీలు అందజేస్తాం

● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఖిల్లా ఘణపురం గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఖిల్లా ఘణపురం మండలం,జనవరి2, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరూ అభయహస్తం పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభయహస్తం పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్లు రేషన్ కార్డులు విద్యుత్ రాయితీ ఇండ్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని గ్రామ సభలో పాల్గొన్న వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరమణ ఎంపీడీవో విజయ్ కుమార్ ఎంపీ ఓ రాజు పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరుత పులిని గుర్తించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు

ఖిల్లాఘనపురం మండలం,జనవరి 2,ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్కి మియాన్ పల్లి గ్రామ శివారు బోడగట్టు ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత పులిని గుర్తించడానికి మంగళవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ భాస్కరాచారి తెలిపారు. గత 15 రోజులుగా బోడగట్టు పై సంచరిస్తున్న చిరుతను గుర్తించడానికి గతంలో సీసీ కెమెరాలు ఈర్లతాండవైపు ఏర్పాటు చేశామని ఆప్రాంతంలో ఎలాంటి చిరుతల సంచారం లేకపోవడంతో సీసీ కెమెరాలు తొలగించామన్నారు. రెండు రోజులుగా మల్కిమియాన్ పల్లి వైపు ఉన్న గుహలలో తిరుగుతున్న దృశ్యాలను గ్రామస్తులు వీడియోలను తీసి అటవీ శాఖ సిబ్బందికి తెలియజేయడంతో చిరుతలను గుర్తించడానికి వాటి నివాస ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిరుత పులిని బంధించే వరకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పశువులను ఇంటిదగ్గర కట్టేసుకోవాలన్నారు. అటవీ సిబ్బంది వెంబడి గ్రామస్తులు ఉన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు



నారాయణపేట ప్రతినిధి,జనవరి 02 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని సీనియర్ జూనియర్ జడ్జిలను కలిసి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జడ్జి అబ్దుల్ రఫీ, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, ప్రథమ శ్రేణి న్యాయమూర్తులు జకియా, ఉమర్ అబ్దుల్లాలను మంగళవారం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్‌గౌడ్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి మిఠాయిలను తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో న్యాయవాదులు చెన్నారెడ్డి, కేంద్ర ప్రభుత్వ సహాయ మాజీ న్యాయవాది రఘువీర్ యాదవ్, మహబూబ్ అలీ, నాగేశ్వరి, లక్ష్మిపతిగౌడ్, కృష్ణగౌడ్, నరసింహులు, దత్తాత్రేయ, ఆకుల బాలప్ప, నందు నామాజీ, సీతారామారావు, సతీష్‌గౌడ్, రాజావర్ధన్‌రెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

## నేటి నుంచి స్పెషల్ వెహికల్ చెకింగ్

లింగాల,జనవరి 02 ప్రభాతవార్త : లింగాల మండల పరిధిలోని స్పెషల్ వెహికల్ చెకింగ్‌లు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. తమ వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్, ఫుల్ నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడిపినచో వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనాలపై పెండింగ్ ఉన్న చలాన్లపై డిస్కౌంట్‌తో వాహనాల రుసుమును పూర్తి చేయాలని కోరారు.

## ఎస్‌టియుటిఎస్ నూతన కాలమాణిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మక్తల్,జనవరి 02 ప్రభాతవార్త: ఎస్‌టి యుటిఎస్ నూతన కాలమాణానికి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎన్.రామ్‌గోపాల్, ప్రధానకార్యదర్శి టి.కృష్ణయ్య, నీలిశ్రీనివాస్, మక్తల్ మండల అధ్యక్షులు ఎ. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిబాలప్పలతోపాటు వివిధ ఉపాధ్యాయ సోదరులు పాల్గొన్నారు.

## దేవదారికుంట తండాలో క్రికెట్ టోర్నమెంట్



దేవదారికుంట తండాలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

ఉప్పునుంతల,జనవరి 02 ప్రభాతవార్త : మండలంలోని దేవదారికుంట తండాలో మంగళవారం ఏపిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరు క్రీడారంగం ఐక్యతకు ఎంతో దోహదపడుతుందని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రేణయ్య, ఏవైసి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్ పర్వతాలు, స్థానికులు కృష్ణ, రతన్‌సింగ్, జైపాల్, రాందాసు, పుల్యా, శ్రీను, మత్రు, రమేష్ పాల్గొన్నారు.

## అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్ర

-భక్తిపారవశ్యంతో పులకించిన పట్టణ ప్రజలు

దేవరకద్ర,జనవరి 2 ప్రభాతవార్త: దేవరకద్రలో మంగళవారం అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్ర పవిత్ర కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. కాషాయజెండాలను చేతపట్టుకొని, దైవనామాన్ని స్మరిస్తూ పట్టణప్రజలు స్వామి వారి అక్షింతలు తలపై పెట్టుకొని ముందుకు కదిలారు. స్థానిక తీగలప్పకట్ట, దళితవాడ, కురుమవాడ, పాతబస్తాండు, కొత్తబస్టాండు, రైల్వేస్టేషన్, శ్రీ ఆశ్వర వీరప్పయ్య దేవస్థానంల మీదుగా స్వామి వారి అక్షింతల శోభాయాత్ర ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్దకు మళ్ళీ చేరుకొంది. ఈ యాత్రకు పట్టణప్రజలు అడగడుగున ఘనంగా స్వాగతం పలికారు. యాత్ర వచ్చే మార్గంలో పట్టణ పురవీదుల్లో నిండుకుండ నీళ్ళు చల్లి పట్టణ ప్రజలు తమ భక్తిని చాటుకొన్నారు. మహిళలు హారతులను చేతపట్టుకొన ఈ యాత్రలో ముందు వరుసలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, గుద్దేటి చంద్రయ్య, దేవయ్య, జెట్టి నరసింహ్మారెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, మున్నూరు బాల్‌రాజ్‌లతో పాటు పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. దీంతో దేవరకద్ర భక్తి పారవశ్యంతో పులకించి పోయింది.



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**ఇటిక్యాల,జనవరి 02 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆయన సతీమణి, కూతురు, కుమారుడు, కోడలు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు ముఖ్యమంత్రికి వారు తెలిపారు.

## దొంగలున్నారు జాగ్రత్త..

**వరుస దొంగతనాలతో భయభ్రాంతులు**
**భయాందోళనలో మండల ప్రజలు**



దగడపల్లి రామాలయంలో దొంగతనం సంఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు (ఫైల్)



బెక్కెం గ్రామంలో చోరీకి గురైన వెండి వస్తువులు (ఫైల్)

**చిన్నంబావి, జనవరి 02 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత 20 రోజులుగా వరుస దొంగతనాలతో మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండల పరిధి లోని బెక్కెం రామలింగస్వామి దేవాలయం,దగడపల్లి రామాలయం,పెద్దదగడలో వడ్ల సంచులు, మరోచోట గొర్రెల చోరీ లాంటి సం ఘటనలు గత 20 రోజులుగా చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకోవడం జరిగింది. ఈ విషయంపై మండల ప్రజలకు భయా ందోళనలు నెలకొన్నాయి. మండల కేంద్రంలో సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల దూరంలో వడ్ల బస్తాలు దొంగిలించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. 20 రోజులు పలు ఆలయాల్లో ప్రజల పంటలు, గొర్రెలను దొంగిలించడంతో స్థానిక పోలీసులు గస్తీ కాయడంలో విఫల మవుతున్నారని మండల ప్రజలు భావిస్తున్నారు.

## వెల్డింగ్ అసోసియేషన్ ఎన్నికలు



**వనపర్తి టౌన్,జనవరి 2,ప్రభాత వార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో వెల్డింగ్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికలకు బ్రాహ్మం అధ్యక్షతన వహించి ఎన్నికల నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశం లో కొత్తగా అధ్యక్షతనిగా పనుపునూరి కృష్ణనాయి,ఉపాధ్యాక్షుడు గా రామకృష్ణ ఏనుకోవటం జరిగింది.ఈ యొక్క ఎన్నికలకు అన్ని షాపులు యజమానులు పాల్గొన్నారు.వచ్చిన వారు అందరు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి



కేక్ కట్‌చేస్తున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 02 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సింగారం క్రాస్ రోడ్ వద్దగల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష నూతన సంవత్సర 2024 కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్‌కుమార్, డీఎస్పీ సత్యనారాయణ, జడ్పీ సీఈఓ శైలజా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు అవుతాయి

**కొత్తకోట,జనవరి2 ,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తోందని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు,11 వార్డు సభ్యుడు జేఎమ్ మిషేక్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 అభయహస్తం గ్యారెంటీల పథకాల దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రాల్లో 11వ వార్డు పరిధిలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ దరఖాస్తులను పూరిస్తు న్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసన్న,కళ్యాణ్ లు కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అప్లికేషన్లు నింపుతున్నట్లు తెలిపారు.

## ప్రజాపాలనతో ప్రజలకు భరోసా

**ధరూర్, జనవరి2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామన్నారు. అభయహస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేశామని, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని సరితమ్మ అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ బండ్ల లక్ష్మిదేవి, ఎంపిపి నమ్మానిస బేగం, సర్పంచు పద్మమ్మ, ఉప సర్పంచు సవారన్న, శ్రీకాంత్‌రెడ్డి, జాకీర్, కుర్వ శ్రీనివాసులు, రాజా రెడ్డి,ఎంపీటీసీ దౌలన్న,రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్రెన్న, మాజీ ఎంపిటిసి దుబ్బన్న, ఎంటికల హన్మంతు, నాగన్న, మధుసూదన్ తదితరులు ఉన్నారు.

## సంగం శరణం గచ్ఛామి అనే ప్రత్యక్ష నాటకం

**వనపర్తి ప్రతినిధి, జనవరి02, ప్రభాతవార్త** బుధవారం సాయంత్రం 5.30 గంటలకు జిల్లా కేంద్రంలోని సురవరం సాహితి కళాభవన్ నందు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, లక్ష్యం గురించి సంగం శరణం గచ్ఛామి అనే ప్రత్యక్ష నాటకం ప్రదర్శించబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నుషిత మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ప్రత్యక్ష నాటకంకు కార్యక్రమంకు జిల్లాలోని ప్రజలందరు హాజరై వీక్షించాలని ఆమె ప్రకటన ద్వారా కోరారు.

# అబద్ధాలు మోసాలే గత ప్రభుత్వ ఎజెండా

- ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది
- డబుల్ బెడ్‌రూంలు విషయంలో అధికారుల చేతివాటం
- విద్య, వైద్యం, ఉపాధి మా ఎజెండా
- బాసర తరహాలో మహబూబ్‌నగర్‌లో ఐఐఐటి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 02 ప్రభాతవార్త :** అబద్ధాలు, మోసాలే గత ప్రభుత్వం ఎజెండాగా పని చేసిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కానీ ప్రజల ప్రభుత్వం అయిన కాంగ్రెస్ పాలనలో ఈ నూతన సంవత్సరం సందర్భంగా అందరు సుఖ సంతోషాలతో ఐకమత్యంతో కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుందో అలాగే పథకాలకు మెరుగైన రీతిలో అందించి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు పనిచేస్తూ ముందుకు సాగుతామని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటి తరహాలోనే మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటి విద్యాకేంద్రం కూడా ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. దానికి సంబంధించి ప్రభుత్వ భూములు గుర్తించి వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడానికి అన్ని రకాల కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రత్యేకంగా ఈ ప్రభుత్వ లక్ష్యం విద్య, వైద్యం ఉపాధి ఈ మూడు విభాగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. అందుకే ప్రస్తుతం ఉన్న జనరల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చడం కోసం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చించామన్నారు. ఉపాధి అవకాశాలు యువతకు అందించేందుకు పేరు ప్రఖ్యాతలు గల ఐటి కంపెనీలతో చర్చలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్కరి వివరాలను వారి దగ్గరకు వెళ్లి నమోదు చేసి,దళారుల వ్యవస్థను రూపుమాపి అర్హులైన పేదలకు పథకాలను అందించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇల్లు విషయంలో చాలా తప్పిదాలు చేశారని, కొందరు అధికారులు కూడా డబ్బులు తీసుకుని డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయింపులు చేసినట్లు సమాచారం తన దృష్టికి వచ్చిందని ఆయన చెప్పారు. అలాంటి అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, అదేవిషయంలో కలెక్టర్‌ను, జిల్లా ఎస్పీని కలిసి వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే 523 సర్వేలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టా భూమి ఇస్తే, గత ప్రభుత్వం మభ్యపెట్టి లబ్ధిదారుల నుంచి వాటిని లాక్కుని మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోసమే 12 నెలల్లో చేయాల్సిన అప్పును 8 నెలల్లోనే తీసుకుంది అని, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసే విధంగా, 1,30,000 కోట్ల రూపాయలను గోదావరిలో పోసి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆయన ఫైరయ్యారు. ఆరు గ్యారంటీల దరఖాస్తుల విషయంలో ఎవరికి ఆందోళన అవసరం లేదని ఈనెల 6 తరువాత కూడా గ్రామ పంచాయతీలోను, మున్సిపల్ కార్యాలయంలోను వివరాలు సమర్పించవచ్చని ఆయన చెప్పారు.పారదర్శకంగా లబ్ధిదారుల డాట 6వ తేదీ నుంచి క్రోడీకరించి, నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన తెలిపారు. అలాగే బుధవారం నా పుట్టినరోజు సందర్భంగా ఎవరు కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని, అవకాశం ఉంటే నోట్‌బుక్స్ ఇస్తే వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో సంక్రాంతి తర్వాత నియోజవర్గ ప్రజల కానుకగా అందిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సురెందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, అజ్మత్ అలీ, సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# 22న దేశ ప్రజలకు దీపావళి..

- మోడీ నాయకత్వంలో సంక్షేమం
- కాంగ్రెస్ గ్యారంటీలు సాధ్యం కానివి..
- బీజేపీ కోశాధికారి శాంతికుమార్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శాంతికుమార్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జనవరి2, ప్రభాతవార్తః** రామమందిరం నిర్మాణం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ ఈనెల 22న అయోధ్యలో జరుగుతుందని దేశ ప్రజలందరికీ ఇది దీపావళి పండుగ అని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అయోధ్యకు చెందిన రాములవారి అక్షింతలు ప్రతి గ్రామానికి చేరాయన్నారు. 22న అందరూ అయోధ్యలోనే ఉన్నట్లుగా భావించి ప్రతి ఇంటిని శుద్ధి చేసుకోని ఇంట్లో 5 రామ జ్యోతులు వెలిగించాలని పిలుపునిచ్చారు. బీజేపీ మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే గత పదేండ్లలో చేపట్టిన అభివృద్ధిని వివరించేందుకు ప్రజలకు తెలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. విశ్వకర్మ యోజనతో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిందని, వాగ్దానాలు చాలా చేశారు కానీ వారి మాటల్లో వాస్తవానికి అవి అమలు కావని తెలుస్తున్నదని చెప్పారు. ఉచితాలు ఉన్నతికి ప్రమాదకరమనే విషయమని అందరికి తెలిసినా కేవలం గెలుపు ఆకాంక్ష కోసం అధికారంలోకి రావాలని ఉచిత పథకాలు పెట్టారని కానీ 100రోజుల్లో అమలు చేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలు అమలుచేసేలా బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తారని, మహబూబ్‌నగర్ అసెంబ్లీ తానే నిలబడనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలి

- వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి టౌన్,జనవరి 2,ప్రభాతవార్త:** నూతన సంవత్సరం 2024 సందర్భంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,ఐపీఎస్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను,ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తి స్థాయి విధి నిర్వహణకు ఎంతో దోహద పడింది.లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్టపరిది లో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఉంటుంది.బేసిక్ పోలిసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు.ఈ నూతన సంవత్సరంలో కూడా అదేశైలిలో అధికారులు,సిబ్బంది వ్యక్తిగత,వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు.తరచూ ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో చేసే పని తో పాటు ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ, ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎన్నికలు నిర్వహిండంలోకృషి చేసిన అధికారులకు ప్రత్యేక అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయము పరిపాలన అధికారి శ్రీ తాజుద్దీన్,డిఎస్పీ ఆనంద రెడ్డి,జిల్లా ఎస్పి సిఐ మధుసూదన్,ఆర్ ఐ లు శ్రీనివాస్,అప్పలనాయుడు మరియు జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# కామ్రేడ్ డి చంద్రయ్య ఆశయాలను కొనసాగిస్తాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు**



**వనపర్తి టౌన్,జనవరి2,ప్రభాతవార్త :** ఐదు దశాబ్దాలు పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం సాగించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు, వనపర్తి జిల్లా మాజీ కార్యదర్శి దివంగత కామ్రేడ్ డి చంద్రయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా కార్యాలయంలో డి చంద్రయ్య ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.నేతలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు.జీవితకాలం పార్టీ కోసం ప్రజల కోసం తపించారన్నారు.వనపర్తి లో సిపిఐ కి గొప్ప పేరు తెచ్చారన్నారు.అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ ఆయన కనిపించాన్నారు.స్నేహ ఫుట్పాత్ వర్కర్స్ కోసం పోరాడి చెప్పులు కుట్టే వృత్తి స్థలం ఇప్పించారన్నారు.మారెమ్మ కుంటలో దళితుల స్థలం కోసం పోరాడారన్నారు.వనపర్తిలో గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటును నిరసిస్తూ చేసిన పోరాటం లో విజయం సాధించి రైతులకు ప్రజలకు మేలు చేశారన్నారు.పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాల కోసం పోరాడారన్నారు.పలు సందర్భాల్లో కార్మికులు ప్రమాదాలలో చనిపోతే ఆస్పత్రిలో డాక్టర్ నిర్లక్ష్యంతో పేద రోగులు చనిపోతేపోరాడి పరిహారం ఇప్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.సిపిఐ పార్టీ కార్యాలయం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు.పేద ప్రజల సేవే ఊపిరిగా ఆయన జీవించారని,సుమ సమాజం కోసంతప్పించారని,ఆయన పోరాటం అందరికీ స్ఫూర్తి దాయకం, ఆదర్శ ప్రాయం అన్నారు.వనపర్తి లో డి చంద్రయ్య స్మారక గ్రంథాలయం నిర్మించాలన్నారు.దళిత వర్గంలో పుట్టి తాపీ మేస్త్రి గా జీవితం ప్రారంభించి అంచలంచలుగా రాష్ట్రస్థాయికి ఎదిగారని కీర్తించారు.పట్టుదలకు మారుపేరని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ శ్లాఘించారు.ఆయన లేని లోటు తీర్చలేనిదని, పోరాటయోధుడు డిచంద్రయ్య అని జిల్లా కార్యవర్గ సభ్యులు జె.చంద్రయ్య,రాబర్ట్,మోష,ఎర్ర కుర్మయ్య,కృష్ణయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు,పి కళావతమ్మ,జె.చంద్రయ్య,సురేష్,రమేష్,రాజనగరం కృష్ణయ్య,రాబర్ట్,మోష,మల్లేష్,రాజు,నిర్మల దేవి,కొండన్న,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలిగించాలని వినతి



గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**ఉట్కూర్,జనవరి 02 ప్రభాతవార్త :** మండల పరిధలోని బిజ్వార్ గ్రామంలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలగడం లేదని వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి మంజులకు టివివి జిల్లా సమన్వయకర్త మహేష్‌గౌడ్, భాజపా 11వ బూత్ కమిటి అధ్యక్షుడు సి.అశోక్‌కుమార్,రాజాగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా వివేకానంద చౌరస్తా నుంచి ప్రధాన రహదారిపైన వీధి దీపాలు వెలగక రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. గ్రామానికి ఆనుకుని చెరువు కట్ట ఉండడంతో పాటు పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులు సంచరిస్తున్నాయని ఈ విష పురుగులు ఎప్పుడు ఎవరికి ఏ రకంగా హాని తలపెడతాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ శాఖ సమన్వయంతో గ్రామంలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

## రిజర్వాయర్ల కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించేలా సీఎం హామీ

**సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**



**వనపర్తి ప్రతినిధి, జనవరి02, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని జిల్లా ఘణపురం మండల కేంద్రంలో గణప సముద్రం, గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రిజర్వాయర్ల కింద భూములు కోల్పోతున్న రైతులను ప్రత్యేకంగా గుర్తించి వారికి తగిన రీతిలో సహాయసహకారాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామి ఇచ్చినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో నిర్మిస్తున్న గణపసముద్రం, బుద్దారం రిజర్వాయర్‌ల కింద భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారంపై చర్చించగా భూములు కోల్పోయిన రైతులను ప్రత్యేకంగా గుర్తించి సహాయ సహకారాలను అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎలాంటి సహకారాలు కావాలన్న ఎల్లవేళలా అండగా ఉంటారని ముఖ్యమంత్రి హామి ఇవ్వడం జరిగిందని అందుకు గాను నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.

## పెట్రోల్ బంక్‌ల ఎదుట బారులు తీరిన వాహనాలు



జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల పెట్రోల్ బంకు ముందు నిలిచిన వాహనాలు

**వనపర్తి ప్రతినిధి, జనవరి02, ప్రభాతవార్త:** నేటి నుండి మూడు రోజుల పాటు పెట్రోల్ బంకులు బంద్ ఉంటాయని ప్రచారం జోరుగా జరగడంతో మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో గల పెట్రోల్ బంకులన్ని వాహనదారులు తమ వాహనాల్లో పెట్రోల్ పోయించుకునేందుకు బారులు తీసాయి. పెట్రోల్ బంకుల ముందు పెద్ద ఎత్తున వాహనాలు ఆగిపోవడంతో పెట్రోల్ బంకుల సమీపంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది.

## పాఠశాలకు అహుజా మైక్ సెట్ వితరణ

**లింగాల,జనవరి 02 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబట్‌పల్లి రిటైర్డ్ ఉపాధ్యాయురాలు పాఠశాలకు ఆహుజా మైక్ మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా 317 జిఓ ప్రకారం జడ్పీహెచ్‌ఎస్ కొత్తూరు రంగారెడ్డి జిల్లా నుంచి బదిలీపై జడ్పీహెచ్‌ఎస్ అంబటిపల్లి పాఠశాలకు వచ్చిన ఖుద్రతునిస్సాబేగం, ఎస్ఎ (హిందీ) భోధన ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. గత సంవత్సరంలో జులై నెలలో పాఠశాల నుండి రిటైర్ అయ్యారు. పాఠశాలపై మమకారంతో విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు రూ. 15 వేల విలువ గల ఆహుజా మైక్‌సెట్‌ను, పాఠశాలకు ఒక గ్రీన్ బోర్డును పాఠశాలకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు తాహెర్ పాషా, సర్పంచ్ నాగరవిశంకర్, ఎస్‌ఎంసి ఛైర్మన్ సాగరాబేగం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆచారి శ్రీనివాసులు,సుబ్బయ్య,విజయలక్ష్మి,పద్మమ్మ, సూర్యనారాయణ, రామచంద్రం, ధరమ్‌సింగ్, షబానాబేగం, అటెండర్ వహీద్ పాల్గొన్నారు.

